మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం
08 సెప్టెంబర్ 2026
పేజీలు : 6
@mvaartanews
www.mivaartanews.com

# స్పీకర్ పీఠాన్నే అవమానించిన తాతా మధు - దళితులపై బి ఆర్ ఎస్ కు ఎంత చిన్న చూపు ఉందో మరోసారి బయటపడింది.

**- పెరిక కార్పొరేషన్ వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాస్.**

**భద్రాచలం సెప్టెంబర్ 07 మన మీ వార్త:** తెలంగాణ రాష్ట్ర గౌరవ శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ గారిపై, ఒక దళిత నాయకుడిపై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన నోటికొచ్చిన, నీచమైన, అనుచిత వ్యాఖ్యలను తీవ్రాతితీవ్రంగా ఖండిస్తున్నాను. ఇది కేవలం ఒక వ్యక్తిపై చేసిన వ్యాఖ్య కాదు, ఇది తెలంగాణ రాజ్యాంగాన్ని, శాసనసభ పీఠాన్ని, యావత్ దళిత సమాజాన్ని అవమానించడమే.

తాతా మధు వ్యాఖ్యలు బిఆర్ఎస్ పార్టీ యొక్క నీచ నిజస్వరూపాన్ని బయటపెట్టాయి.

అధికారంలో ఉన్న పదేళ్లు దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుని, దళిత ముఖ్యమంత్రిని చేస్తానని మోసం చేసిన బి ఆర్ ఎస్ పార్టీకి, నేడు ఒక దళితుడు రాష్ట్రంలోనే అత్యున్నతమైన స్పీకర్ పీఠంపై కూర్చోవడం జీర్ణించుకోలేకపోతున్నారు. వారి కడుపు మంట, కుల అహంకారం ఈ వ్యాఖ్యల రూపంలో బయటకు



వచ్చింది.

గడ్డం ప్రసాద్ కుమార్ కింది స్థాయి నుండి వచ్చి, ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ప్రజల ఆశీర్వాదంతో స్పీకర్ అయ్యారు. అలాంటి వ్యక్తిని పట్టుకుని ఇష్టానుసారంగా మాట్లాడటం అంటే, తాతా మధు కి రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యంపై ఏమాత్రం గౌరవం లేదని అర్థమవుతోంది.

ఎమ్మెల్సీ అయి ఉండి కూడా ఎలా మాట్లాడాలో తెలియని తాతా మధు రాజకీయాల్లో ఉండటానికే అనర్హుడు. ఆయన వెంటనే తన నోరు అదుపులో పెట్టుకోవాలి.

రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నటువంటి స్పీకర్ గడ్డం ప్రసాద్ పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఆయనను పదవి నుంచి తొలగించాలి. దళిత సమాజాన్ని అవమానపరిచిన ఎమ్మెల్సీ తాతా మధు పై తక్షణమే అట్రాసిటీ కేసు నమోదు చేయాలి. లేనిపక్షంలో రేపే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పెరిక, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాలన్నింటినీ ఏకం చేసి, తాతా మధు దిష్టిబొమ్మలను దహనం చేసి, పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తునమ్.

# కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా తీగల క్రాంతి కుమార్ సేవలు.

**- ఐఎన్టీయూసీ నేత తీగల క్రాంతి కుమార్ జన్మదిన వేడుకలు.**

**సత్తుపల్లి సెప్టెంబర్ 07 మీ వార్త అర్ సి:** స్థానిక సత్తుపల్లిలో కార్మిక నాయకుడు ఐఎన్టీయూసీ జాయింట్ జనరల్ సెక్రెటరీ తీగల క్రాంతి కుమార్ జన్మదిన వేడుకలను ఐఎన్టియుసి సీనియర్ నాయకులు పోగుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ పాల్గొనీ కేక్ కటింగ్ చేసి శాలువాతో సత్కరించి ఘనంగా నిర్వహించారు.

నాయకులు మాట్లాడుతూ తీగల క్రాంతి కుమార్ సింగరేణి కార్మిక సంఘం ట్రేడ్ యూనియన్ సత్తుపల్లి జే.వి.యర్ ఓసి లో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా , ఫిట్ సెక్రటరీ గా , కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రటరీగా , నూతనంగా ఏర్పడిన సత్తుపల్లి ఏరియాకు మొట్ట మొదటి వైస్ ప్రెసిడెంట్ గా , ప్రస్తుతం ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ నాయకుడిగా కార్మికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సత్తుపల్లి ఏరియా ఏర్పాటుకు సింగరేణి యాజమాన్యానికి అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చి సింగరేణిలోని 12వ ఏరియాగా సత్తుపల్లి ఏర్పాటుకు తనవంతుగా కృషి చేశారని ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మరియు యూనియన్ అధినాయకత్వం సహాయ సహకారాలతో సింగరేణి కార్మికులకు మరియు యాజమాన్యానికి మధ్య సత్సంబంధాలను నిర్వహిస్తూ కార్మిక సమస్యల పరిష్కారానికి, సింగరేణి సంస్థ పురోభివృద్ధికి ఉత్తమ సేవలందిస్తున్న నాయకుడు అని కార్మిక సంఘం ఎన్నికల్లో ఐఎన్టీయూసీ గెలుపులో ప్రధాన భూమిక పోషించారు. సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్. రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ కు అత్యంత సన్నిహితునిగా తీగల క్రాంతి కుమార్ ఉంటూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తున్నారని అభినందించారు. సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి , ఉత్పాదకత, లక్ష్యం సాధించేందుకు కార్మిక లోకాన్ని చైతన్య పరచటంతో పాటు ఐఎన్టీయూసీ నాయకుడిగా అన్ని వర్గాలకు, కార్మిక సంఘాలకు అతీతంగా కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి తన వంతు కర్తవ్యంగా కృషి చేస్తాడని తీగల క్రాంతి కుమార్ కు కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఒక వైపు జే.వి.యర్ ఓపెన్ కాస్ట్ లో విధులు నిర్వహిస్తూనే మరో వైపు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తున్నారు.



కార్మికుడికి ఏ కష్టం వచ్చినా తాను ఉన్నానంటూ భరోసా ఇస్తున్నారు. ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో యూనియన్ బలోపేతానికి కృషి చేస్తూనే, కార్మిక సమస్యలను పరిష్కరిస్తూ వారికి అండగా ఉంటున్నారు. సత్తుపల్లిలో ఉన్న మైన్స్ లలో పలు సమస్యలు ఎదుర్కొంటున్న కార్మికులు తీగలను ఆశ్రయించిన వెంటనే యూనియన్ ద్వారా యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి ఎన్నో సమస్యలను పరిష్కరిస్తున్నారు.

**కార్మికులకు పెద్దన్న క్రాంతి ఉద్యోగుల మాటల్లో..**

యూనియన్ పదవిని అడ్డుపెట్టుకొని ఎంతో మంది నేతలు విధులకు మాస్టారు పొందినట్లు ఆరోపణలు ఇక్కడ లేకపోలేదు. కానీ తీగల క్రాంతి కుమార్ విద్యావంతుడు , వాక్చాతుర్యం కలిగి ఉండి మొదట నుండి కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం ఎంత ప్రాముఖ్యత ఇస్తాడో అంతే స్థాయిలో వృత్తికి విలువనిస్తూ డ్యూటీ చేస్తూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం గమనార్హం. విధి నిర్వహణలో తన డ్యూటీ చేస్తూ ఉండడంవల్ల తను యూనియన్ పరంగా ఏ కార్యక్రమం చేపట్టిన ఉద్యోగుల నుండి విశేష స్పందన లభిస్తుందని తెలియజేశారు. ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ కార్మికులకు ఏ సమస్య వచ్చినా సత్వరమే పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నారు అని తెలియజేశారు. గత సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ , రీజినల్ జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు ఏరియాలో ఐఎన్టీయూసీ గెలుపుకు కీలకపాత్ర పోషించారని తీగల క్రాంతి కుమార్ నాయకత్వంలో ఉద్యోగస్తులందరూ ఐఎన్టీయూసీ వెంటే ఉంటామని తెలియజేశారు. సత్తుపల్లి ఉద్యోగుల సంక్షేమానికి కృషి తీగల క్రాంతి కుమార్.



సింగరేణి సంస్థ ఉత్పత్తి వార్షిక లక్ష్యంలో అత్యధికంగా బొగ్గు రవాణా మరియు ఉత్పత్తి జరుగుతున్నటువంటి సత్తుపల్లి ఏరియా ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలియజేశారు. సత్తుపల్లి నుండి సుమారు 15 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా జరుగుతున్నందున సింగరేణి యాజమాన్యం సహాయ సహకారాలతో సత్తుపల్లి ఏరియాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవటంలో కార్మికులు , కార్మిక సంఘాల నాయకులు అందరూ కలిసి ఉండాలని తెలియజేస్తూ ఐఎన్టీయూసీ యూనియన్ అగ్ర నేతలతో పాటు యాజమాన్యం సహాయ సహకారాలతో ఎన్నో కార్మిక సమస్యలు పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆదివాసుల హక్కుల కోసం చలో ఏటూరునాగారం.

**- కేశవపురం యువత ఐటీడీఏ ముట్టడికి పిలుపు.**

**- జై ఆదివాసీ నినాదంతో హక్కుల సాధనకు ఉద్యమం.**

**చర్ల సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి:** కేశవపురం ఆదివాసుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న 'చలో ఏటూరునాగారం ఐటీడీఏ ముట్టడి' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కేశవపురం యువత పిలుపునిచ్చింది. ఆదివాసీ హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని కోరుతూ గ్రామంలో యువత విస్తృతంగా ప్రచారం నిర్వహించింది.

ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆదివాసుల హక్కులు, భూమి, విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఆదివాసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఏటూరునాగారం ఐటీడీఏ ముట్టడి కార్యక్రమానికి




కేశవపురం నుంచి యువత, ఆదివాసీ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆదివాసుల హక్కులు సాధించే వరకు పోరాటం ఆగదు.. జై ఆదివాసీ" అంటూ యువత నినాదాలు చేస్తూ ఐక్యతను చాటింది. ఆదివాసీ హక్కుల సాధన కోసం శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని యువత స్పష్టం చేసింది.

# చాగంటి పాటి కుటుంబ సభ్యుల ప్రేమాభిమానాల నడుమ సాయివేదవతి శ్రీమంతం.

**- బంధుమిత్రుల ఆశీర్వాదాలతో కన్నుల పండువగా వేడుకలు.**

**చర్ల సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం చాగంటి పాటి స్వగృహంలో సాయివేదవతికి శ్రీమంత వేడుకలను కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. తల్లిదండ్రులు, అత్తమామలు, పిన్నులు, బాబాయిలు, అక్కలు, బావలు, మామయ్యలు అత్తలు తాతయ్యలు అమ్మమ్మలు నానమ్మ ఇతర బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై సాయివేదవతిని ఆశీర్వదించారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన శ్రీమంత వేడుకలో కుటుంబ సభ్యులు సాయివేదవతికి పసుపు, కుంకుమ, గాజులు, పూలు, పండ్లు తదితర



మంగళద్రవ్యాలను అందజేశారు. మహిళలు మంగళహారతులు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. బంధువుల రాకతో ఇల్లంతా సందడిగా మారి పండుగ వాతావరణం నెలకొంది. తల్లిదండ్రులు, అత్తమామలు, పిన్నులు, బాబాయిలు, అక్కలు, బావలు ఒకచోట చేరి ఆత్మీయంగా వేడుకలో పాల్గొని సాయివేదవతికి ఆశీస్సులు అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కుటుంబ సభ్యుల ప్రేమాభిమానాలు, బంధుమిత్రుల ఆశీర్వాదాల మధ్య శ్రీమంత వేడుక కన్నుల పండువగా సాగింది.

# చలో ఏటూరునాగారం ఆదివాసీ మార్చ్ కి బయలుదేరిన తుడుందెబ్బ బృందం.



**చర్ల సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి:** సోమవారం రోజున ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త ఐటీడీఏ ఆదివాసీ మార్చ్ లకు మద్దతుగా చర్ల కమిటీ మరియు జిల్లా కమిటీ కొయ్యురు గ్రామం లో పంచాయతీ వార్డ్ సభ్యులు ఇర్ప. శ్రావణి గారు వాహననికి జెండా ఊపి ప్రారంభించరు ఈ సందర్భంగా తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఆదివాసీ యువత జీవితాలతో ప్రభుత్వం చలగటం ఆడుతుందని ఆరోపించారు. రాజ్యాంగం లో స్పష్టంగా 5 షెడ్యూల్ భూభంగలో ప్రత్యేక అధికారాలు రాష్ట్రపతి మరియు గవర్నర్ లకు ఉన్న ప్రభుత్వం జోక్యం చేసుకొని ఏజెన్సీ ప్రాంతాల్లో జనరల్ నోటిఫికేషన్ విడుదల చేయడం వల్ల మా ఉద్యోగలు మాకు లేకుండా పోతున్నాయి ఏజెన్సీ ఏ నోటిఫికేషన్ ఐన ఐటీడీఏ ద్వారా భర్తీ చేయాలని అన్నారు ఐటీడీఏ పరిధిలో ఉన్న 29 శాఖలకు 29 ప్రత్యేక జీవో లు ఉన్న ప్రభుత్వం మాత్రం ఏ మాత్రం అవగాహన లేకుండా మా ఉద్యోగలను మైదాన ప్రాంతాలకు దొసి పెడుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమం లో రిటైర్డ్ ఉపాధ్యాయులు కల్లూరి. రాజారావు గారు తుడుందెబ్బ చర్ల మండల అధ్యక్షులు పూనెం. రవికిరణ్. ఉపాధ్యక్షులు పురిటి. ప్రశాంత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కలం శ్రీనివాస్ సహాయ కార్యదర్శి తాటి. శ్రీను సరేం. సందీప్ సోషల్ మీడియా ఇంచార్జి కోరం. వేణు ఇర్ప. అరుణ్ తేజ్ ఇర్ప. అవినాష్ కోరం. మృగరాజు గోటే. అరుణ్. బంద. సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీని సస్యశ్యామలం చేయడమే నా లక్ష్యం

**- ఆర్.కొత్తగూడెం సర్పంచ్ తుర్రం రవికుమార్.**

**- ప్రజావాణిలో వివో భవన స్థలం కోసం దరఖాస్తు.**



**చర్ల సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి:** మండల పరిధిలోని ఆర్.కొత్తగూడెం గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో నెంబర్ వన్ గా తీర్చిదిద్ది సస్యశ్యామలం చేయడమే తన లక్ష్యమని ఆర్.కొత్తగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ తుర్రం రవికుమార్ తెలిపారు. ఇందులో భాగంగానే చర్ల మండల ప్రజావాణి కార్యక్రమంలోభాగంగా ఉపసర్పంచ్ కాపుకృష్ణార్జున మరియు, దానవాయిపేట రుంజ రాజా తో కలిసి మండల నోడల్ ఆఫీసర్ కి వినతిపత్రం అందజేశారు. తన పంచాయతీ పరిధిలో ఆర్.కొత్తగూడెం గ్రామ సమాఖ్య సంఘాలకు (డ్వాక్రా వి వో ) భవన నిర్మాణం కొరకు స్థలం లేక మహిళా సంఘాలు ఇబ్బంది పడుతున్నాయని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామ సెంటర్ లో అందరికీ అందుబాటులో ఉండేలా ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ తుర్రం రవికుమార్ మాట్లాడుతూ..

ఆర్.కొత్తగూడెం గ్రామ ప్రజలు నాపై ఎంతో నమ్మకంతో నన్ను సర్పంచ్ గా గెలిపించారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ పంచాయతీ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నాను. మన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మరియు ఎంపీ బలరాం నాయక్ సహకారంతో గ్రామానికి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నాం. ఇప్పటికే గ్రామంలో రహదారులు, సైడ్ డ్రైనేజీలు, వీధి లైట్లు, కరెంటు స్తంభాలు, అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పనులు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకం ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తున్నా. రానున్న రోజుల్లో మా ఆర్.కొత్తగూడెం పంచాయతీని మండలంలోనే నెంబర్ వన్ పంచాయతీగా తీర్చిదిద్దుతా. నా పదవీ కాలం ఉన్నంత వరకు గ్రామ ప్రజలు ఆనందంగా ఉండేలా కృషి చేస్తా" అని తెలిపారు.

## చర్ల మండల ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి.

- ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేసిన బిజేపి మండల అధ్యక్షులు నూప.రమేష్ (బిజేపి).






**చర్ల సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి:** చర్ల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షుడు నూప.రమేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు అధికారులను కలసి మండలంలోని పలు ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు నూప.రమేష్ మాట్లాడుతూ... చర్ల మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల లేమి, సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలు, తాగునీరు మరియు సాగునీటి వసతులు, ఇతర సంక్షేమ పథకాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను కోరారు. ప్రజావాణికి వస్తున్న అర్జీలపై అధికారులు నిర్లక్ష్యం వహించకుండా, క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు త్వరగా న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం బిజేపి ఎల్లప్పుడూ ముందుంటుందని, సమస్యలు తీవ్రమైతే ప్రజాపోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## తాతా మధు అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన దమ్మపేట మండల కాంగ్రెస్.

**దమ్మపేట సెప్టెంబర్ 07 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** దమ్మపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్ దమ్మపేట అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు, రాజకీయ సంస్కృతికి విరుద్ధంగా ఉన్నాయని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్మపేట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కక్కిరాల రమేష్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా మాట్లాడాల్సిన ప్రజాప్రతినిధులు వ్యక్తిగత విమర్శలు, అనుచిత వ్యాఖ్యలకు పాల్పడటం సరికాదన్నారు. రాజకీయ భేదాలు ఉన్నప్పటికీ పరస్పర గౌరవం, హుందాతనం, ప్రజాస్వామ్య సంప్రదాయాలను ప్రతి నాయకుడు పాటించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వంపై విమర్శలు చేయాలనుకుంటే విధానాలపై మాట్లాడాలని, వ్యక్తిగతంగా అవమానించే విధంగా వ్యాఖ్యలు చేయడం తగదని కాంగ్రెస్ నాయకులు హితవు పలికారు. తాతా మధు తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ ప్రెస్‌మీట్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నశెట్టి చిట్టిబాబు, పగడాల రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాసరావు, చిన్న శెట్టి గోపి, పానుగంటి లక్ష్మణ్ తదితర సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్పీకర్‌పై తాతా మధు అనుచిత వ్యాఖ్యలు ఖండనీయం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.

**సత్తుపల్లి సెప్టెంబర్ 07 మీ వార్త అర్ సి:** తెలంగాణ శాసనసభ స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తీవ్రంగా ఖండించారు. స్పీకర్ పదవి ఏ ఒక్క పార్టీకి, వ్యక్తికి సంబంధించినది కాదని.. అది శాసనసభ గౌరవానికి, ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమే నన్నారు.



రాజకీయంగా విభేదాలు ఉండొచ్చని.. కానీ రాజ్యాంగబద్ధమైన పదవుల గౌరవాన్ని కించపరిచేలా వ్యక్తిగత దూషణలు, అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని స్పష్టం చేశారు.స్పీకర్‌ను అవమానించడం అంటే శాసనసభ గౌరవాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేఅని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు. తాతా మధు తన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని తెలంగాణ శాసనసభ స్పీకర్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

# సెప్టెంబర్ 18న ఇంద్రాపార్క్‌ను ఆదివాసీ గర్జనతో హోరెత్తిద్దాం.

- ఆదివాసుల ఆత్మగోస మహాసభను విజయవంతం చేయాలి.
- ఎస్టీ జాబితా అంశంపై ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి: ఇరప. రాజు దొర.

**చర్ల సెప్టెంబర్ 07 మన మీ వార్త:** ఆదివాసీల హక్కులు, అస్తిత్వం, రాజ్యాంగ పరిరక్షణ కోసం సెప్టెంబర్ 18న హైదరాబాద్ ఇంద్రాపార్క్ వద్ద నిర్వహించనున్న ఆదివాసుల ఆత్మగోస మహాసభకు తెలంగాణలోని ఆదివాసీలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇరప. రాజు దొర పిలుపునిచ్చారు.
చర్ల మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీ సమాజం దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో పరిష్కారం లభించడం లేదన్నారు. ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రిజర్వేషన్లు, విద్యా--ఉద్యోగ అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం అర్హులకు పూర్తిస్థాయిలో అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్టీ జాబితా అంశంపై రాజ్యాంగబద్ధమైన ప్రక్రియలో సమగ్ర విచారణ జరిపేందుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. "ఎస్టీ రిజర్వేషన్ ఎవరి దయతో వచ్చినది కాదు. అది రాజ్యాంగం కల్పించిన హక్కు. ఆ హక్కు ఎవరికి చెందాలో రాజ్యాంగబద్ధమైన విచారణ ద్వారా తేల్చాలి" అని అన్నారు.

**జల్--జంగల్--జమీన్ కోసం పోరాటం.**

ఆదివాసీలు తరతరాలుగా జల్--జంగల్--జమీన్ కోసం పోరాడుతూ ఎన్నో త్యాగాలు చేశారని రాజు దొర గుర్తుచేశారు. రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్, ఆర్టికల్ 342తో పాటు ఇతర రాజ్యాంగ రక్షణలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్టీ రిజర్వేషన్ల ద్వారా విద్య, ఉద్యోగాలు, ఉపాధి, రాజకీయ రంగాల్లో లభిస్తున్న అవకాశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించాలని, కుల ధృవీకరణ పత్రాల జారీ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని కోరారు. అక్రమంగా పొందిన ధృవీకరణ పత్రాలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల భూముల రక్షణకు 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, పి ఈ ఎస్ ఏ చట్టం, అటవీ హక్కుల చట్టం--2006ను సంపూర్ణంగా అమలు చేయాలని కోరారు. పోడు భూముల సమస్యను పరిష్కరించి అర్హులైన ఆదివాసీ రైతులకు హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



**ఐక్యంగా ఉద్యమిద్దాం..**

ఇక మౌనం కాదు.. గళమెత్తుదాం. ఇక వేడుకోలు కాదు.. హక్కుల కోసం పోరాడుదాం. ఇక విడివిడిగా కాదు.. ఐక్యంగా ఉద్యమిద్దాం" అని రాజు దొర పిలుపునిచ్చారు.
సెప్టెంబర్ 18న జరిగే ఆదివాసుల ఆత్మగోస మహాసభను ఆదివాసీ ఐక్యతకు చారిత్రాత్మక వేదికగా మార్చాలని అన్నారు. తెలంగాణలోని ప్రతి ఆదివాసీ గ్రామం నుంచి యువత, విద్యార్థులు, మహిళలు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మేధావులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు తరలివచ్చి మహాసభను విజయవంతం చేయాలని కోరారు.
ఆదివాసీల ఆవేదనను ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యం చేయకుండా ఎస్టీ జాబితా అంశంపై ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే ప్రజాస్వామ్య, రాజ్యాంగబద్ధ పద్ధతుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.
ఈ సమావేశంలో ఆదివాసీ యువనేత పాయల. కన్నారావు, తుడుందెబ్బ నాయకులు శ్యామల. తరుణ్, తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు సోడే. అనిల్ కుమార్, సుబ్బంపేట సర్పంచ్ కాక. సత్యనారాయణ, కాక. రాంబాబు, రేగా. ఆంధ్రయ్య, కాక. ముత్యాలరావు, పూనెం. శివ, తాటి. భూపతిదొర, కాక. నర్సింహారావు, ఆదివాసీ మహిళా జేఏసీ నాయకురాలు బీరబోయిన. రాణి, ఇరప. అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి డబ్బులు వసులు చేసిన వ్యక్తి అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు.

**భద్రాచలం సెప్టెంబర్ 07 మన మీ వార్త:** రెవిన్యూ డిపార్టుమెంటు లో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కోర్ల కళ్యాణ్, తండ్రి పేరు: (లేట్) వెంకట కృష్ణ రావు, నివాసం: సమితి సింగారం గ్రామం, మణుగూరు మండలం, కొత్తగూడెం జిల్లా అను అతను గత కొంత కాలంగా భద్రాచలం, మణుగూరు, పాల్వంచ, ఇల్లందు, చర్ల, దుమ్ముగూడెం, వాజేడు, బూర్గంపాడు, వివిధ ప్రాంతాలలో నివసించే నిరుద్యోగుల నుండి బి టి పి ఎస్ మణుగూరు, ఐ టి సి సారపాక కంపినిలలో ఉద్యోగాలు ఇప్పిస్తానని 54 మందికి మాయ మాటలు చెప్పి వారి వద్ద నుండి సుమారు 8 కోట్ల వరకు డబ్బులు వసూలు చేసి వారికీ ఎటువంటి ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేసిన విషయంలో భద్రాచలంకు చెందిన రాయల శ్రీను పిర్యాదు ఇవ్వగా అతని పిర్యాదు మేరకు భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ నందు గత పది రోజుల క్రితం కేసు నమోదు చేసి కోర్ల కళ్యాణ్ కోసం వెతుకుతుండగా అతను నిన్న అనగా తేది:06.09.2026 రోజున సాయంత్రం భద్రాచలంలో అదుపులోకి తీసుకొని విచారించగా కోర్ల కళ్యాణ్ గత కొంత కాలంగా ఆన్లైన్ నందు క్రికెట్ బెట్టింగ్ కు అలవాటు పడి ఎక్కువ మొత్తంలో డబ్బులు పోగొట్టుకున్నాడని తేలింది. ఈ బెట్టింగ్ కోసం అతను తనకు తెలిసిన వారి వద్ద నుండి ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి డబ్బులు వసూలు చేసి ఆ డబ్బులు అన్నింటిని కూడా ఆన్లైన్ బెట్టింగ్ లో పోగొట్టుకున్నాన్నని తన నేరాన్ని అంగీకరించగా, అతనిని ఈ రోజు భద్రాచలం మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి మేజిస్ట్రేట్ ఉత్తర్వుల ప్రకారం కోర్ల కళ్యాణ్ ను రిమాండ్ నిమిత్తం తరలించడం జరుగుతుంది. ఇతనిపైన వివిధ ప్రాంతాలలో కేసులు నమోదు చేయడం జరిగింది అట్టి కేసులు అన్ని కూడా విచారణలో ఉన్నవి. ఈ సందర్భంగా భద్రాచలం డి.ఎస్.పి యం. అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. ఎవరైనా వ్యక్తులు ఉద్యోగం ఇప్పిస్తామని నిరుద్యోగులను నమ్మించి, వారి నుంచి డబ్బులు తీసుకుని మోసం చేస్తున్న వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాంటి సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే పోలీస్ వారికీ తెలియజేయాలి అని, ప్రజలు ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, బెట్టింగ్ యాప్‌లు, అక్రమ ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చనే ఆశతో ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు ఆకర్షితులై అనేక మంది తమ కష్టార్జిత డబ్బును కోల్పోతున్నారని, బెట్టింగ్‌లో నష్టపోయిన మొత్తాన్ని తిరిగి సంపాదించాలనే ప్రయత్నంలో మరింత డబ్బు పెట్టి ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందని, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు లేదా అనధికారిక బెట్టింగ్ ప్లాట్‌ఫారమ్‌లలో డబ్బులు పెట్టుబడి పెట్టవద్దని పోలీసులు సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపే లింకులు, యాప్‌లు, సోషల్ మీడియా ప్రకటనలను నమ్మవద్దని తెలిపారు. ఎవరైనా ఆన్‌లైన్ బెట్టింగ్ పేరుతో మోసానికి పాల్పడినా, అనుమానాస్పద లింకులు లేదా యాప్‌ల ద్వారా డబ్బులు డిపాజిట్ చేయమని కోరినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.




# మణుగూరులో 'గ్యాంగ్' గర్జనకు బ్రేకులు ఎప్పుడు...!





- గంజాయి, డ్రగ్స్, రాష్ డ్రైవింగ్‌పై ఉక్కుపాదం మోపాలి.
- మహిళలు, విద్యార్థినుల భద్రతకు ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేయాలి.
- శివ మృతి ఘటనపై సమగ్ర విచారణ జరపాలి.
- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు వినతిపత్రం అందజేసిన మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ.

**మణుగూరు సెప్టెంబర్ 07 మన మీ వార్త:** మణుగూరు పట్టణంలో కొంతకాలంగా యువకులు గ్యాంగులుగా సంచరిస్తున్నారనే ఆరోపణలు, గంజాయి, మాదకద్రవ్యాల వినియోగంపై వస్తున్న ఫిర్యాదులు, రాష్ డ్రైవింగ్‌తో మహిళలు, విద్యార్థినులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఆందోళనల నేపథ్యంలో పోలీసు యంత్రాంగం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ఇటీవల మణుగూరులో యువకుడు శివ మృతి చెందిన ఘటన ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగించిందని పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలను వెలికితీసేందుకు సమగ్ర దర్యాప్తు చేపట్టి, ఎవరైనా బాధ్యులుగా తేలితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

కాలేజీలు వదిలే వేళ.. రోడ్లపై 'రేస్'లా..!

ముఖ్యంగా సాయంత్రం 4 గంటల సమయంలో కాలేజీలు వదిలే వేళ, కొంతమంది యువకులు ద్విచక్ర వాహనాలపై ముగ్గురు, నలుగురు కలిసి ప్రయాణిస్తూ రాష్ డ్రైవింగ్ చేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని దుర్గ తెలిపారు. దీంతో మహిళలు, విద్యార్థినులు రోడ్లపై ప్రయాణించేందుకు భయపడే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. టూ వీలర్ చలాన్లపై చూపుతున్న శ్రద్ధలో కొంతైనా గంజాయి, డ్రగ్స్, గ్యాంగ్ కార్యకలాపాలు, రాష్ డ్రైవింగ్, మహిళల భద్రతపై చూపాలి" అని ఆమె పోలీసు అధికారులను కోరారు.

**యాంటీ డ్రగ్' టీమ్‌లు రంగంలోకి రావాలి.**

మణుగూరు పట్టణంలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ వినియోగం, సరఫరాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, అవసరమైతే ప్రత్యేక యాంటీ-డ్రగ్ పోలీసు బృందాలను ఏర్పాటు చేయాలని దుర్గ డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్యాంగులుగా తిరుగుతున్న యువకుల కార్యకలాపాలపై నిఘా పెట్టేందుకు ప్రత్యేక పోలీసు టీమ్‌లను ఏర్పాటు చేసి, కాలేజీలు, విద్యార్థినులు, మహిళలు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో సాయంత్రం వేళల్లో పోలీసు గస్తీని పెంచాలని కోరారు.

**పోలీసు పోస్టింగులపైనా సమీక్ష అవసరం..**

ఒకే ప్రాంతంలో దీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది పోస్టింగులను నిబంధనల ప్రకారం ఉన్నతాధికారులు సమీక్షించాలని ఆమె సూచించారు. పోలీసు వ్యవస్థపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా అధికారులు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు.
"మణుగూరులో 'గ్యాంగ్' అనే భయపెట్టే సంస్కృతికి పూర్తిగా అడ్డుకట్ట వేయాలి. మహిళలు, విద్యార్థినులు ఎలాంటి భయం లేకుండా రోడ్లపై తిరిగే పరిస్థితి కల్పించాలి. ప్రజల భద్రత విషయంలో ఇకపై నిర్లక్ష్యానికి తావుండకూడదు. గంజాయి, డ్రగ్స్, రాష్ డ్రైవింగ్, అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలి" అని పాల్వంచ దుర్గ స్పష్టం చేశారు.

# 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయాలి

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆరో రోజు నిరసన.. ఎండీఓకు వినతిపత్రం.
- హామీలను నెరవేర్చకుంటే ప్రజల పక్షాన నిరంతరం పోరాటం: దొడ్డి తాతారావు





**చర్ల సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఆరో రోజు ఆందోళన నిర్వహించారు. బీఆర్ఎస్ చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, కో-కన్వీనర్ ఐనవోలు పవన్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి ప్రజావాణి కార్యక్రమానికి చేరుకున్నారు. అనంతరం ఎండీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడి సుమారు 1000 రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో అనేకం పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఇప్పటికే ఐదు రోజుల కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున 33 నెలలకు ఒక్కొక్కరికి రూ.82,500 బకాయిగా ఉందని, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో పాటు ఆడబిడ్డకు తులం బంగారం హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆసరా పింఛన్ల విషయంలో 33 నెలలకు ఒక్కొక్కరికి రూ.66 వేల బకాయి ఉందని ఆరోపించారు. విద్యార్థులకు స్కూటీలు, దివ్యాంగులకు పెంచిన పింఛన్ తదితర హామీలను కూడా అమలు చేయాలని కోరారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని, రైతులకు రైతుభరోసా అందించాలని, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి కల్పించాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలకు రూ.12 వేల ఆర్థిక సాయం, ఆటో కార్మికులకు రూ.12 వేల సాయం అందిస్తామని ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు.
ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని దొడ్డి తాతారావు హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్‌డీ అజీజ్, యడ్ల రామదాసు, తోటపల్లి మాధవరావు, యువజన నాయకులు కాకి అనిల్, అంబోజి సతీష్, కొంబత్తి రాము, తడికల బుల్లెబ్బాయి, గోరింట్ల వెంకటేశ్వరరావు, కట్టడం కన్నారావు, కారం కన్నారావు, సంతపూరి సతీష్, కుక్కడపు సాయి, గాదంశెట్టి కిషోర్, పాసిగంటి సంతోష్, తడికల చంద్రశేఖర్, రావుల కిషోర్, మేడబత్తిని గోవర్ధన్, రాట్నాల శ్రీరామ్మూర్తి, మైప వెంకటేశ్వర్లు, తడికల వెంకటేశ్వర్లు, మామిడి రాజు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ నేతల అరెస్టుపై సత్తుపల్లిలో గర్జించిన గులాబీ దండు.





- సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ.

**సత్తుపల్లి సెప్టెంబర్ 07 మీ వార్త అర్ సి:** సత్తుపల్లి తెలంగాణ అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పట్ల పోలీసుల వ్యవహారశైలిని నిరసిస్తూ సత్తుపల్లిలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ పాల్గొని ఆందోళన చేపట్టాయి. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో నల్ల కండువాలు, నల్ల జెండాలతో జీవీ మాల్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అసెంబ్లీకి నల్ల టీషర్టులు ధరించి వెళ్లిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను పోలీసులు అడ్డుకోవడం, పలువురు నేతలను అదుపులోకి తీసుకోవడాన్ని సండ్ర వెంకట వీరయ్య తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలను ప్రశ్నించడం ప్రతిపక్షం హక్కు అని, ప్రశ్నించే గొంతును అడ్డుకోవడం సరికాదని అన్నారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల కూడా పోలీసులు వ్యవహరించిన తీరుపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేటీఆర్, హరీశ్‌రావు తదితర నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటనపై బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది.
పార్లమెంట్‌లో నల్ల దుస్తులతో నిరసన తెలిపే హక్కు ఉంటే. తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులకు అదే హక్కు ఎందుకు ఉండకూడదు? అని సండ్ర ప్రశ్నించారు. ప్రజా సమస్యలను అసెంబ్లీ వేదికగా లేవనెత్తడం ప్రతిపక్ష బాధ్యత అని, ప్రతిపక్ష నేతలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.

**1000 రోజుల పాలనపై కాంగ్రెస్‌ను నిలదీసిన సండ్ర.**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీలలి అమలుపై ప్రజల్లో అనేక ప్రశ్నలు ఉన్నాయని సండ్ర వెంకట వీరయ్య అన్నారు.మహిళలకు నెలకు రూ.2,500, యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్, విద్యార్థులకు స్కూటర్లు, కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్‌లో తులం బంగారం, అర్హులైన పేదలకు ఇళ్లు తదితర హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పోరాటం ఆగదని సండ్ర వెంకట వీరయ్య స్పష్టం చేశారు.లి అసెంబ్లీ నుంచి గ్రామస్థాయి వరకు ప్రజల గొంతుకగా గులాబీ జెండా నిరంతరం పోరాడుతుందని అన్నారు.అనంతరం ప్రజల నుంచి సేకరించిన వివిధ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను ప్రజావాణిలో అధికారులకు సండ్ర వెంకట వీరయ్య సమర్పించారు.

# ఎమ్మెల్సీ తాత మధుసూదన్ పై పోలీసుల దాడిని సరికాదు.

- నేలకొండపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు మాదాసు ఆదాం.

**నేలకొండపల్లి సెప్టెంబర్ 07 మీ వార్త ఆర్ సి:** అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం సందర్భంగా నల్ల టీ షర్టులతో శాసనమండలి సభ్యులు శాసనసభ్యులు ప్రజా సమస్యల కోసం అసెంబ్లీకి వెళ్తుండగా సభ్యుల్ని అడ్డుకున్న పోలీసులు వారి దౌర్జన్యకాండ మహిళా శాసన సభ్యురాలుఅని చూడకుండా మగ పోలీసులుచే దౌర్జన్యం బాగా రెచ్చిపోయిన పోలీసులపై మాట్లాడుతుండగా ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ని పోలీసులు గొంతు పట్టి నొక్కి ఊపిరి ఆడకుండా చేస్తే ప్రభుత్వ విధానాలను పోలీసులు వ్యవహరించిన తీరుపై తీవ్రంగా మాట్లాడినందుకు ప్రభుత్వంలోని కొంతమంది మంత్రులు స్పీకర్ ని అవమానించినట్లు ఆపాదించడా న్ని తీవ్రంగా ఖండించారు తాతా మధుసూదన్ విద్యార్థి దశలో స్టూడెంట్ ఆర్గనైజేషన్ పని చేశారని హాస్టల్స్ లో సందర్శించి అక్కడి సమస్యలు తెలుసుకుని అక్కడే పడుకున్నారని లా, ఉన్నత స్థాయి చదువులు చదువుకున్న రాజ్యాంగ విలువలు తెలిసిన వ్యక్తి వామపక్ష పార్టీలో పనిచేసిన తాతా మధుసూదన్ ని కావాలని



ప్రభుత్వం టార్గెట్ చేయడాన్ని ఇంకా మాదాసు ఆదాం

తీవ్రంగా ఖండించారు ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులుగా ఎమ్మెల్సీగా పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్న ఆయన కు దళిత ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఆవర్గ ప్రజలపట్ల అపారమైన ప్రేమ ఉందని తన సొంత గ్రామాల్లో దళితులతో కలిసి మెలిసి ఉన్నారని గుర్తు చేశారు స్థానిక ప్రజాప్రతినిధులుచే ప్రత్యక్షంగా ఎన్నిక కాబడిన తాత మధుసూదన్ ఒక ఎమ్మెల్సీ గా ప్రజాప్రతినిది అనిచూడకుండా ప్రభుత్వమే ముందస్తుగా పోలీసులు చే ఈ దౌర్జన్యానికి దాడులకు పాల్పడడానికి ప్రోత్సహించిందని ఆయన తీవ్రంగా విమర్శించారు గత కొద్ది రోజులుగా తనకు ఆరోగ్యం బాగాలేక పోయినా కెసిఆర్ ఒక్క పిలుపుతొ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమావేశాలకు వెళ్తున్న తాత మధుసూదన్ పై పోలీసుల దాష్టికాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆయన కోరారు ఒక్క స్పికర్ గారే కాదు దళితులంటే ఆయనకు అపారమైన ప్రేమ ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు తాత మధుసూదన్ కి ప్రభుత్వం నుండి కానీ పోలీసులు నుండి కానీ ఏమైనా జరిగితే మొత్తం ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు.

## నర్స్ ఊకే శిరీష హత్యకు కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలి.

- ఐద్వా, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి.




**సత్తుపల్లి సెప్టెంబర్ 07 మీ వార్త టౌన్ రిపోర్టర్:** సత్తుపల్లి స్థానిక సత్తుపల్లి ఐద్వా సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గిరిజన యువతి నర్స్ ఊకే శిరీష హత్యకు కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల వద్ద నుండి బస్టాండ్ చౌరస్తాలో సుభాష్ చంద్రబోస్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించిట్టం. ఈ కార్యక్రమం సందర్భంగా చెరుకు రత్నకుమారి అధ్యక్షతన జరిగిన సభలో ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు శీలం కరుణ లు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చౌటిగూడెంకు చెందిన 21 ఏళ్ల నర్సు ఊకే శిరీష హైదరాబాద్ తుక్కుగూడలో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం ఆందోళన కలిగిస్తోంది. పేద కుటుంబం నుంచి వచ్చి చదువుకుని నర్సుగా ఉద్యోగం సాధించి కుటుంబానికి అండగా నిలవాలనుకున్న శిరీష దారుణ ఘటనకు బలైంది.పోలీసుల దర్యాప్తులో బీహార్‌కు చెందిన ఎండీ సనావుల్లా ఖాన్ ఆమెపై లైంగిక దాడికి ప్రయత్నించి, ఆమె ప్రతిఘటించడంతో గొంతు నులిమి హత్య చేసినట్లు వెల్లడైనట్టు పోలీసులు తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఈ ఘటనను కేవలం ఒక క్రైమ్ కేసుగా చూడకుండా, ఉద్యోగాల కోసం నగరాలకు వచ్చే మహిళల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని పూర్ణిమా మాచర్ల భారతి కోరారు. మహిళా హాస్టళ్లు, ప్రైవేట్ ఆసుపత్రులు, పరిశ్రమలు, విద్యాసంస్థల్లో సీసీటీవీలు, భద్రతా సిబ్బంది, అత్యవసర స్పందన వ్యవస్థలను తప్పనిసరి చేయాలని సూచించారు. మహిళలు రాత్రివేళ బయటకు రావడం లేదా ఒంటరిగా జీవించడం నేరానికి కారణం కాదని, నేరానికి పాల్పడిన వ్యక్తినే బాధ్యుడిగా చూడాలని పేర్కొన్నారు. శిరీష కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవడంతో పాటు, కేసును వేగంగా దర్యాప్తు చేసి నేరం రుజువైతే కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆడపిల్లలకు జాగ్రత్తగా ఉండు' అని చెప్పడం మాత్రమే కాదు.. 'నీకు ఏం జరిగినా మేమున్నాం' అనే భద్రతా వాతావరణాన్ని సమాజం కల్పించాలి. శిరీష మరణం సామాజిక మార్పుకు నాంది కావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు చెరుకు రత్నకుమారి, పుష్పవల్లి, రజిని, సుబ్బలక్ష్మి, కరుణ, ప్రభ, మరియు కళాశాల సిబ్బంది కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్సీ తాతా మధును వెంటనే బర్తరఫ్ చేయాలి: చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ నాయుడు.



**చర్ల సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి:** అసెంబ్లీ స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలను చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ నాయుడు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత గౌరవప్రదమైన పదవుల్లో ఒకటైన అసెంబ్లీ స్పీకర్ పదవిని కించపరిచే విధంగా మాట్లాడటం బీఆర్ఎస్ నాయకుల అహంకారానికి, బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందని స్పష్టం చేశారు. అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఘటనను తీవ్రంగా ఖండించి, ఎమ్మెల్సీ తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఆయనను వెంటనే బర్తరఫ్ చేయాలని విజయ్ నాయుడు డిమాండ్ చేశారు.
ప్రజాప్రతినిధులు ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా హుందాతనంతో వ్యవహరించాలని, భవిష్యత్తులో రాజ్యాంగబద్ధమైన పదవులపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఆదివాసి గ్రామాలలో వినాయక చవితి జరిపితే ప్రభుత్వం ఎస్టి కోయ కుల ధ్రువీకరణ పత్రం రద్దుకు రంగం సిద్ధం చేస్తుంది జార జాగ్రత్త..

- ఆదివాసి సంక్షేమ పరిషత్ చర్ల మండల అధ్యక్షులు కె.అభి.





**చర్ల సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి:** ఆదివాసి గిరిజనులు గ్రామ పెద్దలు పూజారులు పటేల్, ఆదివాసి మేధావులు ఉపాధ్యాయులు ఉద్యమకారులు యువత మహిళలు అందరూ కూడా ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన యొక్క సాంస్కృతి సంప్రదాయాలు కట్టుబొట్టు గోత్రాలు, ఆదివాసి పండగలను మర్చిపోయి ఇతర పండగలను జరుపుతున్నాం. మన సంప్రదాయ పండుగలు పెయిన్ పండుగ, విజ్జ పండగ, ముత్యాలమ్మ తల్లి, సమ్మక్క సారక్క, కొత్తల పండుగ, కుర్మిన్ పండుగ, చిక్కుడు పండుగ, రేల పండుగ, కొడతా పండుగ, భీమిలి పండగ వంటి మొదలగు మన గిరిజన సంప్రదాయం పండుగలను వదిలిపెట్టి వినాయక చవితి వంటి మీద మండపాలు వేసి పూజిస్తున్నాం వాటిని ప్రభుత్వ అధికారులు ఆదివాసి గిరిజన సంప్రదాయంలో లేని పండగలను ఆచరిస్తున్నారు కాబట్టి వీరికి ఎస్టి కోయ ధ్రువీకరణ పత్రం రద్దు చేయాలనే ఆలోచన ప్రభుత్వ అధికారులు ఆలోచనలు ఉన్నారు ఏ గ్రామాల్లో అయితే వినాయక చవితి ఉత్సవాలను ఏర్పాటు చేశారో వాటిని ఫోటో క్యాప్చర్ చేసి రేపొద్దున నీ సాంప్రదాయాల్లో లేని దేవతలను పూజిస్తున్నారు కాబట్టి మీకు ఎస్టీ సర్టిఫికెట్ను రద్దు చేస్తున్నామని కోర్టులో దాఖలు విడుదల చేయడం జరిగింది.వెలుగులో వస్తాయి అందుకు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ చర్ల మండల అధ్యక్షులు కంగాల. అభి తెలిపారు.

## సత్తుపల్లి ప్రాంత కవి మందపాటి"కి నన్నయ్య కవి జాతీయ పురస్కారం.

**సత్తుపల్లి సెప్టెంబర్ 07 మీ వార్త టౌన్ రిపోర్టర్:** పద్య సాహిత్యంలో విశేష కృషి చేస్తున్న సత్తుపల్లి ప్రాంత కవి , విశ్రాంత ఉపాధ్యాయులు మందపాటి సత్యనారాయణ రెడ్డి కి నన్నయ కవి జాతీయ పురస్కారం లభించింది. పొట్టి శ్రీరాములు (నెల్లూరు) జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఏం. వి.రావు ఫౌండేషన్ నిర్వాహకులు ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ, ఎం.విజయలక్ష్మి కవి మందపాటికి ఈ పురస్కారాన్ని అందచేశారు. పద్య సాహిత్యంలో చేయి తిరిగిన మందపాటి మహా భారతాన్ని పూర్తిగా 2140 సీస పద్యాల్లో సర్వ సీస మహాభారతం పేరుతో రచించారు. కేవలం సీస పద్యాలతోనే మహా భారత కావ్య రచన చేయడం సాహిత్యంలో ఒక నూతన ప్రక్రియగా గుర్తించిన నిర్వాహకులు మందపాటి ఈ పురస్కారం అందచేశారు.



ఈ సందర్భంగా కవి మందపాటినిని సృజన సాహితీ సమాఖ్య, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం తరుపునరామకృష్ణ, వాసు ,మధు సూదనరాజు,ేకేశవరెడ్డి, ప్రకాశరావు అభినందనలు తెలిపారు.

## శ్రీ నీలాద్రిశ్వర స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు.



**సత్తుపల్లి సెప్టెంబర్ 07 మీ వార్త ఆర్ సి:** పెనుబల్లి మండలం నీలాద్రిలోని శ్రీ నీలాద్రిశ్వర స్వామి వారి దేవస్థానంలో పరాభవ నామ సంవత్సరం శ్రావణమాసం ఏకాదశి సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో దేవస్థానానికి చేరుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కోనేటిలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ నీలాద్రిశ్వర స్వామివారికి నిర్వహించిన అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. అదేవిధంగా వేంసూరు మండలం భీమవరం గ్రామానికి చెందిన భక్త ఆంజనేయ చెక్క భజన బృందం సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక మొక్కులు చెల్లించారు. అనంతరం భజన పాటలు ఆలపిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. శ్రావణమాస ఏకాదశి సందర్భంగా దేవస్థానంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## పి .వి.ఎన్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులులి లిమల్లేష్ కు శుభాకాంక్షలు.

- ఐఎన్టీయూసీ నాయకులు రజాక్, క్రాంతి కుమార్.



**సత్తుపల్లి సెప్టెంబర్ 07 మీ వార్త ఆర్ సి:** స్థానిక సత్తుపల్లి పట్టణం పి.వి.ఎన్.ఆర్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు చేసుకున్న సందర్భంగా కాలనీ కుటుంబ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షులు మల్లేష్ ను శాలువాతో సత్కరించిన ఐఎన్టీయూసీ నాయకులు రజాక్, క్రాంతి కుమార్. వారు మాట్లాడుతూ కాలనీ కుటుంబ సభ్యులందరికీ సంక్షేమం మరియు కాలనీ అభివృద్ధికి మల్లేష్ నాయకత్వంలో కాలనీ అభివృద్ధితో పాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కాలనీలో మౌలిక వసతుల మెరుగుదల, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ తదితర సమస్యల పరిష్కారానికి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగ ప్రకాష్, నాగేశ్వరరావు, బాలాజీ, రామచందర్, సందీప్, అశోక్, నరేందర్, గుమ్మడి వెంకటేశ్వర్లు, రాజశేఖర్, అఫ్రోజ్, రాంబాబు, శ్రీధర్, చెరుకు రాజు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కుడా చైర్మన్ గుండు సుధారాణికి మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు

మన మీ వార్త సెప్టెంబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

హైదరాబాద్: మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కుడా (కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) చైర్మన్ గుండు సుధారాణి మర్యాదపూర్వకంగా కలిశారు.
ఇటీవల కుడా చైర్మన్‌గా గుండు సుధారాణి నియమితులైన సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అనంతరం ఆమెను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా కుడా పరిధిలో పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేలా సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి సూచించారు. కుడా చైర్మన్‌గా గుండు సుధారాణి విజయవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలని మంత్రి ఆకాంక్షించారు.

# ముందస్తు నిర్బంధాలకు అనిచి వేయటం సరికాదు తెలంగాణలో ప్రజాస్వామ్య నిరసనలను హౌస్ అరెస్టులు.

- భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు.
- పొంగులేటి సుధాకర్ రెడ్డి.



**నేలకొండపల్లి సెప్టెంబర్ 07 మీ వార్త ఆర్ సి:** చలో అసెంబ్లీ కార్యక్రమం నేపథ్యంలో అదుపులోకి తీసుకున్న బీజేపీ,బీజేవైఎం నాయకులు, కార్యకర్తలందరినీ ప్రభుత్వం వెంటనే, ఎలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలి పొంగులేటి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.
ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు,22ఏ సహా ప్రజా సమస్యలపై ప్రశ్నించడం ప్రతిపక్ష హక్కు మాత్రమే కాదు ప్రజాస్వామ్య బాధ్యత కూడా.తెలంగాణ చలో అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొనకుండా ఈరోజు వారిని ఉదయం వారి ఇంటి వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ముందస్తుగా అదుపులోకి తీసుకున్న బీజేపీ,బీజేవైఎం నాయకులు, కార్యకర్తలందరినీ వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు,22ఏ సహా ప్రజా సమస్యలపై ప్రశ్నించడం, శాంతియుతంగా నిరసన తెలపడం ప్రజాస్వామ్యంలో భాగం. ఢిల్లీలో ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే కాంగ్రెస్ నాయకత్వం, తెలంగాణలో జరుగుతున్న ఈ నిర్బంధాలపై కూడా ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రజల గొంతును అరెస్టులతో అణచలేరు. ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలి వారు అన్నారు.

# 10న చలో హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు.

**ఖమ్మం సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి:** సెప్టెంబర్ 10న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం పిలుపునిచ్చింది. జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపులో భాగంగా జరిగే ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నుంచి వేలాది మంది రిటైర్డ్ ఉద్యోగులు తరలిరావాలని కోరింది.ఖమ్మం పెన్షనర్స్ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు ఎం. సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వేణు మాట్లాడారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం పెన్షనర్లు, ఉద్యోగుల పట్ల ఒకే విధమైన వైఖరిని అవలంబిస్తున్నాయని విమర్శించారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణలో రిటైర్డ్ ఉద్యోగులను ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తూ ప్రభుత్వం మాటలతో కాలయాపన చేయడం సరికాదన్నారు.రిటైర్డ్ ఉద్యోగుల హెల్త్ కార్డులను అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో అమలు చేయాలని, పిఆర్సి కమిటీ నివేదికను ప్రకటించి వెంటనే అమలు చేయాలని, మార్చి 2024 తర్వాత పదవీ విరమణ చేసిన ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అమలు చేయాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు.ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లతో కలిసి ఖమ్మం జిల్లా నుంచి వేలాదిగా తరలివెళ్లి చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు. అనంతరం చలో హైదరాబాద్ గోడపత్రికను ఆవిష్కరించారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్. పూర్ణచంద్రరావు, ఆర్. దుర్గాదేవి, ఉపేందర్‌రావు, జానయ్య, కృష్ణారెడ్డి, ఖాజా మొయినుద్దీన్, సి. బాబురావు, నగర శాఖ నాయకులు రాధాకృష్ణ, రమేష్, వెంకటేశ్వర్లు, చావగాని బాబు, రమణ, యాదవ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.




# మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన.






- మాజీ సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం.
- ఎమ్మెల్సీ తాతా మధును తక్షణమే బర్తరఫ్ చేయాలి:

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి రాంబాబు.

**కారేపల్లి: సెప్టెంబర్7 మీ వార్త ప్రతినిధి :** అసెంబ్లీ స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలను సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. మండల కేంద్రమైన కారేపల్లి లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి బి ఆర్ఎస్ నేత కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత గౌరవప్రదమైన పదవుల్లో ఒకటైన అసెంబ్లీ స్పీకర్ పదవిని కించపరిచే విధంగా మాట్లాడటం బీఆర్ఎస్ నాయకుల అహంకారానికి, బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందని స్పష్టం చేశారు.అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఘటనను తీవ్రంగా ఖండించి, ఎమ్మెల్సీ తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఆయనను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ప్రజాప్రతినిధులు ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా హుందాతనంతో వ్యవహరించాలని, భవిష్యత్తులో రాజ్యాంగబద్ధమైన పదవులపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు . అనంతరం కాంగ్రెస్ నేతలు స్థానిక పోలీస్ స్టేషన్కు వెళ్లి ఎమ్మెల్సీ తాత మధు పై కేసు నమోదు చేయడంతో పాటు చర్యలు తీసుకోవాలనికోరుతూ కారేపల్లి ఎస్ఐ వైరు గోపికి ఫిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ధారావత్ బద్రు నాయక్ సీనియర్ నాయకులు అడ్డగోడు ఐలయ్య గుడిపూడి తిరుమలరావు సురేందర్ మనీ ఆర్ తాజుద్దీన్ కారేపల్లి టౌన్ ప్రెసిడెంట్ పొలగాని శ్రీనివాస్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్ భాగ్యనగర్ తండా సర్పంచ్ భానోత్ హిరాలాల్ రేకులగూడెం గ్రామ సర్పంచ్ మోతి వీరస్వామి అబ్బాయి గూడెం గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ గేట్ కారేపల్లి గ్రామ సర్పంచ్ పూసం ఎల్లయ్య సూర్య తండ గ్రామ సర్పంచ్ భానోత్ రాందాస్ నాయక్ దారావత్ వినోద్ గుగులోతు భీముడు హర్ష నాయక్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## దళిత స్పీకర్ ను ఆవమానించిన తాతా మదు పై చర్యలు తీసుకోవాలి.

- కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు..

**నేలకొండపల్లి సెప్టెంబర్ 07 మీ వార్త ఆర్ సి:** అసెంబ్లీ గేటు వద్ద దళితుడైన స్పీకర్ గడ్డం ప్రసాద్ ను దూషించించిన తాతా మధుపై చర్యలు తీసుకోవాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు డిమాండ్ చేశారు.సోమవారం నేలకొండపల్లి కొండపల్లి లో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ తాతా మధు సభ్యత్వాన్ని రద్దు



చేయాలన్నారు. మొదటి నుంచి తాతా మధుకి దళితులంటే గిట్టరని ఆ వర్గాన్ని తక్కువ చేసి మాట్లాడతారని ఆరోపించారు.వెంటనే యావత్ దళిత జాతికి తాతా మధు క్షమాపణ చెప్పాలని లేదంటే ఆయన ఇంటిని ముట్టడిస్తామన్నారు. ఆయనను వెంటనే అరెస్ట్ చేసి జైలుకి పంపాలని నాగరాజు డిమాండ్ చేశారు. దళితుల రాజకీయాల్లో హుందాగా వ్యవహారించాలే గాని వీధి గూండాలా వ్యవహరిచడం ఏంటని ఆయన ప్రశ్నించారు..

# కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ నిరసన అగ్నిజ్వాలలు.






- కూసుమంచి చౌరస్తాలో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ధర్నా..

**కూసుమంచి సెప్టెంబర్ 07 మీ వార్త ఆర్ సి:** ప్రజాస్వామ్యయుతంగా ప్రజల గొంతుకను వినిపించాల్సిన అసెంబ్లీ సమావేశాలకు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను వెళ్లకుండా పోలీసుల బలవంతపు అరెస్టులతో అడ్డుకున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై బిఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ అణచివేత ధోరణికి నిరసనగా పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి కూసుమంచి మండల కేంద్ర చౌరస్తాలో పార్టీ శ్రేణులతో కలిసి భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంపై దాడి ప్రజాప్రతినిధులపై నిర్బంధాలు ప్రయోగించి, శాసనసభలో ప్రజా సమస్యలు ప్రస్తావించకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికే మచ్చ. హక్కుల కాలరాపడమే ధ్యేయం: ప్రతిపక్ష గొంతు నొక్కడం ద్వారా తమ విఫల పాలనను కప్పిపుచ్చుకోవచ్చని కాంగ్రెస్ భావిస్తోంది. ప్రజల తిరుగుబాటు తప్పదు: కాంగ్రెస్ అవలంబిస్తున్న ఈ రౌడీయిజం, పోలీస్ మార్క్ అణచివేత ధోరణి ఎక్కువ కాలం సాగదని, రాబోయే రోజుల్లో ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# చాటింపు లేకుండా గ్రామసభ.. అధికారుల తీరుపై గ్రామస్తుల ఆగ్రహం.

**నేలకొండపల్లి సెప్టెంబర్ 07 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలో చాటింపు లేకుండా గ్రామసభ నిర్వహించేందుకు ప్రయత్నించిన అధికారులకు చుక్కెదురైంది. వివరాల్లోకి వెళితే..గత రెండు మూడు రోజులుగా నేలకొండపల్లి మండలంలోని గ్రామ పంచాయతీలలో బి ఆర్ పి అధికారులు పెన్షన్లు,ఉపాధి హామీ పథకంపై సోషల్ ఆడిట్ చేసి గ్రామసభలు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు వచ్చాయి. అయితే చెన్నారం గ్రామంలో మాత్రం గ్రామసభ నిర్వహణకు ముందు గ్రామంలో చాటింపు చేయకుండానే, ఆదివారం సాయంత్రం వాట్సాప్ గ్రూపులో మెసేజ్ పెట్టి సోమవారం గ్రామసభ నిర్వహించాలని అధికారులు ప్రయత్నించారు. గ్రామసభకు కచ్చితంగా చాటింపు చేయాలని ఎస్ ఆర్ పి అధికారులు తేల్చి చెప్పడంతో పాటు, గ్రామస్తులు కూడా చాటింపు లేకుండా గ్రామసభ ఎలా నిర్వహిస్తారంటూ ఫీల్డ్ అసిస్టెంట్,గ్రామ కార్యదర్శిని నిలదీశారు. చాటింపు చేసిన తర్వాతే గ్రామసభ నిర్వహించాలని, సోమవారం జరగాల్సిన సభను వాయిదా వేయాలని వారు కోరారు. దీంతో సోమవారం జరగాల్సిన గ్రామసభ మంగళవారానికి వాయిదా పడింది.



అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్లే గ్రామసభకు వచ్చిన ప్రజలు వెనుదిరిగి వెళ్లాల్సి వచ్చిందని, ఇలాంటి అధికారుల వల్ల గ్రామస్తులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని గ్రామస్తులు విమర్శించారు.

# అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తికి హైదరాబాదు రవీంద్రభారతిలో ప్రతిభా సేవా పురస్కారం.

**నేలకొండపల్లి సెప్టెంబర్ 07 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తికి హైదరాబాదులోని సైఫాబాద్ లో గల రవీంద్రభారతిలో ప్రతిభా సేవా పురస్కారం లభించింది. ఆర్కే కళా సాంస్కృతిక ఫౌండేషన్ వారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా గురువులకు వందనం కార్యక్రమంలో ప్రతిభా సేవా పురస్కారాన్ని దివ్యమూర్తికి అందజేశారు. సంస్థ అధ్యక్షులు డాక్టర్ రంజిత్ చేతుల మీదుగా ఈ యొక్క పురస్కారాన్ని దివ్య మూర్తి అందుకున్నారు. గుగ్గిళ్ళ దివ్యమూర్తి యొక్క ప్రతిభను




గుర్తించి అతను చేస్తున్న సేవను గుర్తించి ఈ యొక్క ప్రతిభా సేవా పురస్కారాన్ని ప్రకటించినట్లు సంస్థ సభ్యులు తెలియజేశారు. తదనంతరం గుగ్గిళ్ళ దివ్యమూర్తిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గుగ్గిళ్ళ దివ్యమూర్తి మాట్లాడుతూ ఈ అవార్డు రావడం సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని ఇప్పటివరకు తనకు 81 అవార్డులు వచ్చాయని 145 వేదికల మీద సన్మానాలు జరిగాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, దివ్యమూర్తి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా శ్రీమంత వేడుకలు.

**కారేపల్లి సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి:** మండల కేంద్రమైన కారేపల్లి బీసీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో శ్రీమంత వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ రఘుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ.. ముందుగా గర్భిణి స్త్రీనీ ఆశీర్వదించి, ఆరోగ్యకరమైన ప్రసవం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సరైన సమయంలో బాలింతలకు అంగన్వాడి కేంద్రంలో లభ్యమయ్యే పౌష్టిక ఆహారం ద్వారానే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు. సరైన సమయంలో బాలింతలకు క్రమం తప్పకుండా అందించే సమతుల్య ఆహారమే బిడ్డ ఎదుగుదలకు, మేధస్సుకు శ్రేయస్కరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ ఆయా శోభ,ఆశ కార్యకర్త కళ్యాణి, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.




# కనీసం వేతనాల సలహామండలిలో సిఐటియు, కేంద్ర కార్మిక సంఘాలను చేర్చాలి.

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు.

**మణుగూరు సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి:** కేంద్ర లో బిజెపి ప్రభుత్వం కేంద్ర కనీసవేతనాల సలహామండలి లో సిఐటియు ని సభ్యులుగా చేర్చుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు సోమవారం ఎస్ఎంఎస్ ప్లాంట్ వద్ద కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలిలో సీఐటీయూ ఇతర జాతీయ సంఘాలకు ప్రాతినిద్యం కల్పించలేదన్నారు ప్రభుత్వానికి, యాజమాన్యాలకు అనుకూలంగా వుండే సంఘాల ను మాత్రమే క్టటంద్ర కనీస వేతనాల సలహా మెడలిలో ప్రాతినద్యం కల్పించారని అన్నారు. కార్మికహక్కులకోసం నిజాయితీగా కార్మికుల పక్షాన పోరాటం చేస్తున్న సిఐటియు కి పాత్రినిద్యం ఇవ్వకపోటం దుర్మర్గామైన చర్య అని అన్నారు ఏఐటీయూసీ, ఐ ఎన్ టి యుసి సంఘాలకు ప్రాతినిద్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తులసి కృష్ణయ్య,బాలకృష్ణ, ఇతర కార్మికులు పాల్గొనడం జరిగింది.



## ప్రతి ఇంట మొక్క ప్రాణవాయువు కు అండ భాగ్యనగర్ తండా సర్పంచ్.



**కారేపల్లి సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి:** గ్రామం లోప్రతి ఇంట్లో ఒక మొక్క నాటి గ్రామాన్ని హరితమయముగా చేయడం, లక్ష్యం గా పనిచేస్తామని భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్‌లి అన్నారు, సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండా పంచాయతీలో సోమవారం ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ ప్రజలు ప్రతి ఒక్కరు కూడా తమ ఇండ్లలో మొక్కలు పెంచడం ద్వారా ఆక్సిజన్ సృష్టించిన వారు అవుతారని అన్నారు. అందరు బాధ్యత గామొక్కల్ని పెంచుకోవాలని, మొక్కలు అన్నివిధాలా ఉపయోగ పడాలనే ఉద్దేశం తో అన్ని విధాలుగా ప్రయోజనం చేకూర్చే జామ, నిమ్మ మొక్కలను మంచి హైబ్రిడ్ రకలను, తెప్పించి ఉచితంగా పంపిణి చేస్తునట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, వార్డ్ సభ్యులు గాంధీ, నాయకులు భూక్యా సక్రియ, బానోత్ మోతిలాల్, అశోక్, నరేష్,పంచాయతీ సిబ్బంది నంద, హేంచంద్, గణేష్, రాధా, రమేష్, రాకేష్, చరణ్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న అధ్యాపకుడికి ఘనసన్మానం



**కారేపల్లి సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి:** కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకుడు తమ్మిశెట్టి శ్రీనివాస్ రావ్ రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకుడిగా ఎన్నికై అవార్డు అందుకున్న సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఆయనను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఈ అవార్డు తనకు ఆనందాన్నిచ్చిందని, ఇకపై మరింత బాధ్యతగా పనిచేస్తానని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు దుర్గాప్రసాద్, రాజ్యలక్ష్మి, సాజిదా, లక్ష్మీనారాయణ, రాంబాబు, ఖాసీం, వనిత, యాకుబ్ పాషా, యాకయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## మట్టి తరలింపు పై కలెక్టర్ సీరియస్.

- క్షేత్ర స్థాయిలో మైనింగ్, రెవిన్యూ అధికారుల విచారణ.
- మట్టి తీస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరిక.

**నేలకొండపల్లి సెప్టెంబర్ 07 మీ వార్త ఆర్ సి:** ప్రభుత్వ భుములలో అక్రమంగా మట్టి తరలింపు పై ఎట్టకేలకు అధికార యంత్రాంగం కదిలింది. నేలకొండపల్లి మండలం లోని అప్పలనరసింహాపురం లో అక్రమంగా మట్టి తరలింపు పై జిల్లా కలెక్టర్ సీరియస్ అయ్యారని సమాచారం. స్పందించిన కలెక్టర్ విచారణ కు ఆదేశించారు. ఈ మేరకు మైనింగ్, రెవెన్యూ అధికారులు సోమవారం అప్పలనరసింహాపురం లో మట్టి తీసిన గుట్టలను పరిశీలించారు. సర్వే నెంబర్ 342 లో ఉన్న ప్రభుత్వ భూమిలో ఉన్న గుట్టలను ఎంత మేరకు తవ్వారు. ఎంత విస్తీరణం లో మట్టి ని తరలించారు. అనే విషయాల పై కొలతలు తీసుకున్నారు. మట్టి ఎక్కడికి తరలించారు. స్థానికులను అడిగి పంచనామా నిర్వహించారు. భారీ ఎత్తున మట్టి తరలింపు ను గుర్తించారు. ఈ మేరకు మైనింగ్ రాయల్టీ ఇన్సెపెక్టర్ నాగరాజు, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం మధుసూధన్రావు లు గుట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.. అప్పల నరసింహాపురం ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టి ని తరలించిన విషయం పై కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టామన్నారు. మట్టి తరలింపు ను గుర్తించినట్లు తెలిపారు. నివేదిక ను జిల్లా కలెక్టర్ కు అందించనున్నట్లు తెలిపారు. గుట్టపై మట్టి తవ్వకాలకు యంత్రాలు వస్తే వాటిని సీజ్ చేయటంతో పాటు, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



## దళితులపై, రాజ్యాంగబద్ధమైన స్థానాల్లో ఉన్న నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ నాయకుడు ఎమ్మెల్సీ తాతా మధు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాల.

డిమాండ్ చేసిన యూత్ కాంగ్రెస్ దమ్మపేట మండల అధ్యక్షులు కాక రమేష్.



దమ్మపేట సెప్టెంబర్ 07 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు: మొన్న కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే గారిని, నేడు తెలంగాణ సభాపతి గడ్డం ప్రసాద్ గారిని బండ బూతులతో అవమానించడం హేయమైన చర్య, ఇలాంటి భాష మాట్లాడిన నాయకుల మాటలను తీవ్రంగా ఖండిస్తూ, వెంటనే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని లేకపోతే ఆ పదవి నుండి వెంటనే తొలగించాలని కాక రమేష్ డిమాండ్ చేశారు. దీ=హా నాయకులు మాట్లాడుతున్న తీరు స్పష్టంగా దళిత వ్యతిరేక అహంకారానికి నిదర్శనమన్నారు. డా. బి.ఆర్. అంబేడ్కర్ గారి ఆశయాలను, రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందనీ గుర్తు చేసిన కాక రమేష్. దళితుల, గిరిజనుల ఆత్మగౌరవాన్ని అవమానిస్తే యూత్ కాంగ్రెస్ తరుపున సహించేది లేదు అని యూత్ కాంగ్రెస్ దమ్మపేట మండల అధ్యక్షులు కాక రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు..

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి.

ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్.



**ఖమ్మం సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. మధిర మండలం నిధానపురం గ్రామానికి చెందిన ఏ. నాగిరెడ్డి తమ పిల్లలకు షుగర్, కిడ్నీ వ్యాధి సమస్యలు ఉన్నాయని, దీనికి అవసరమైన మందులు సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉండేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం, కూసుమంచి మండలానికి చెందిన రైతులు తమకు ఆన్ లైన్ విధానం రద్దు చేసి ఎరువులు సరఫరా చేయాలని, భక్త రామదాసు ఎత్తిపోతల పథకం ద్వారా చెరువులు నింపాలని, మార్క్ ఫెడ్ ద్వారా పెసర పంట కొనుగోలు నిమిత్తం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వ్యవసాయ శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కు రైతులంతా హాజరు కావాలి.

కామేపల్లి ఏవో తారా దేవి.



**కామేపల్లి సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి, పాత లింగాల రైతు వేదికలలో మంగళవారం ఉదయం 10 గంటల నుండి రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ను శాస్త్రవేత్తల ద్వారా ప్రత్యక్ష ప్రసారం రూపం లో నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి భూక్య తారా దేవి సోమవారం తెలిపారు. అత్యవసర పరిస్థితుల ప్రణాళిక, ప్రత్యామ్నాయ పంటలు, ఎరువులు, చీడపీడలు, తెగుళ్ల నివారణ,నిర్వహణ తదితర అంశాలపై రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని రైతులందరూ ఈ కాన్ఫరెన్స్ కు హాజరుకావాలని కోరారు. సందేహాలను శాస్త్రవేత్తల ద్వారా నివృత్తి చేసుకో వచ్చునన్నారు. ఈ సదవకాశం ను రైతులు సద్వినియోగం చేసుకో వాలని కోరారు.ఈ మేరకు వ్యవసాయ శాఖ ద్వారా ప్రచారం కూడా నిర్వహించినట్లు తెలిపారు.

## ముచ్చర్ల క్రాస్ రోడ్ - ఏన్కూరు ఆర్ అండ్ బి రహదారిలో తక్షణమే మరమ్మతు పనులు చేయాలని ప్రజావాణిలో సిపిఎం ఫిర్యాదు



**కామేపల్లి సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం ముచ్చర్ల క్రాస్ రోడ్ నుండి ఏన్కూర్ వెళ్లే ఆర్ అండ్ బి ప్రధాన రహదారి భారీగా దెబ్బతిని ప్రమాద భరితంగా ఉందని కామేపల్లి మండల సిపిఎం నాయకులు సోమవారం ఆరోపించారు. ఈ మేరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించి న ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నుండి గుంతలు ఏర్పడి అనేక మంది ప్రయాణికులు రోడ్డు ప్రమాదాల బారిన పడి ఆస్పత్రుల పాలయ్యారని తెలిపారు.సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అనేక మార్లు రాస్తారోకోలు, వంట వార్పు వంటి నిరసన, నిరాహార దీక్షల వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. సంబంధిత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు దరఖాస్తులు ఇచ్చిన కనీసం పట్టించుకునే నాధుడే లేదని వాపోయారు.ఇప్పటికైనా రహదారిలో మరమ్మతులు నిర్వహించి ప్రయాణికుల నిండు ప్రాణాలను కాపాడాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ.. అనేకసార్లు నిరసన కార్యక్రమాలు నిర్వహించిన పట్టింపు లేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకొని ఆ రహ దారినిలో మరమ్మతులు చేపట్టి తక్షణమే పూర్తి చేయాలని లేని పక్షంలో పరిపాలనను అడ్డగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా డివిజన్ కమిటీ సభ్యులు బాదావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎదుట పోలీసులు ప్రవర్తించిన తీరు వెనుక సీఎం రేవంత్ రెడ్డి.

- మహిళా ఎమ్మెల్యేలను అవమానపరిచినందుకు క్షమాపణ చెప్పాలి.
- శాసన సభను దుశ్శాసన సభగా మార్చారు.
- ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్.





**కామేపల్లి సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి:** అసెంబ్లీ ఎదుట పోలీసులు ప్రవర్తించిన తీరు వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, బిఆర్ఎస్ మండల నాయకులు అంతోటి అచ్చయ్య, మల్లెంపాటి శ్రీనివాసరావు, సామ మోహన్ రెడ్డి, మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, కాట్రాల రాంబాబు సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, అజ్మీర రాజు నా యక్, చిప్పలపల్లి శ్రీని వాసరావు,ఆదూరి ప్రసాద్, బి.మంగు నాయక్ అన్నారు. అసెంబ్లీ వద్ద బీఆర్ ఎస్ ప్రజాప్రతినిధులపై పోలీసులు జరిపిన దాడికి నిరసనగా మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయకులతో కలిసి సోమవారం కామేపల్లిలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా హరిప్రియ నాయక్ మాట్లాడుతూ మహిళా ప్రజా ప్రతినిధుల పట్ల అనాగరికంగా వ్యవహరించినందుకు సీఎం రేవంత్ రెడ్డి మహిళా సమాజానికి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసన సభను కాంగ్రెస్ సభ్యులు దుశ్శాసన సభగా మార్చారని ఆరోపించారు. ఈ నిరసన ప్రదర్శనలో బిఆర్ఎస్ నాయకులు ఎలమద్ది అప్పారావు, కన్నమాల రాంబాబు, అజ్మీర బన్సీలాల్, కొనకంచి శంకర్ రావు, చిప్పలపల్లి పుల్లయ్య, మంచాల వెంకన్న, గడ్డం వెంకటేశ్వర్లు, జరుపల రాజేష్, జరపల రామోజీ, అజ్మీర కుమార్, పుచ్చకాయల బాబు,ఉదయ్, బత్తుల వెంకటస్వామి, జల్లి రాములు, ముత్యం రామకృష్ణ, ముప్పాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీల అమలు లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- ప్రజలను మోసగించిన ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి.
- ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్.






**కామేపల్లి సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి:**

ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ విమర్శించారు. హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసగిస్తున్నారని ఆరోపిస్తూ సోమవారం కామేపల్లి ఎంపీడీఓ కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో ధరావత్ సోంలాల్, తాసిల్దార్ కేవి శ్రీనివాసరావు, ఎంపీఓ వీవి ఎస్ శాస్త్రి లకు వినతిపత్రం అందజేశారు.అనంతరం హరిప్రియ నాయక్ మాట్లాడారు. ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసగిస్తున్న ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు అంతోటి అచ్చయ్య, మల్లెంపాటి శ్రీనివాసరావు, సామ మోహన్ రెడ్డి, మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, కాట్రాల రాంబాబు సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, అజ్మీర రాజు నాయక్, చిప్పలపల్లి శ్రీని వాసరావు,ఆదూరి ప్రసాద్, బి.మంగు నాయక్, ఎలమద్ది అప్పారావు, కన్నమాల రాంబాబు, అజ్మీర బన్సీలాల్, కొనకంచి శంకర్ రావు, చిప్పలపల్లి పుల్లయ్య, మంచాల వెంకన్న, గడ్డం వెంకటేశ్వర్లు, జరుపల రాజేష్, జరపల రామోజీ, అజ్మీర కుమార్, పుచ్చకాయల బాబు,ఉదయ్, బత్తుల వెంకటస్వామి, జల్లి రాములు, ముత్యం రామకృష్ణ, ముప్పాల రామకృష్ణ, సెల్ పాయింట్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధు సభ్యత్వం రద్దు చేయాలి.

- స్పీకర్‌పై తాతా మధు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు.





**కామేపల్లి ఆగస్టు 07 మీ వార్త ప్రతినిధి:** రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్‌ను అవమానించారని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు, కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ పత్తే మహమ్మద్, జిల్లా నాయకులు తోటకూరి శివయ్య,అరెం రవి సోమవారం డిమాండ్ చేశారు.తెలంగాణ శాసనసభ స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న శాసనసభ స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడటం మంచి పద్ధతి కాదు అన్నారు.స్పీకర్‌పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం కేవలం ఒక వ్యక్తిని అవమానించడం కాదు.. రాజ్యాంగ వ్యవస్థను,శాసనసభ గౌరవాన్ని అవమానించడమే అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాల్సిన బాధ్యత ఉందని వారు పేర్కొన్నారు.స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుపై తక్షణమే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని, ఆయన ను వెంటనే సస్పెండ్ చేయడంతో పాటు సభ్యత్వాన్ని రద్దు చేసే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.తాతా మధు చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమాధానం చెప్పాలని. తన పార్టీకి చెందిన ఎమ్మెల్సీ రాజ్యాంగ పదవిని అవమానించేలా మాట్లాడినా కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. శాసనసభ, స్పీకర్ పదవి పట్ల కనీస గౌరవం లేని విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించి రాజ్యాంగ వ్యవస్థల గౌరవాన్ని కాపాడాలన్నారు. లేని యెడల తగిన బుద్ధి చెబుతామని అన్నారు.

## ప్రభుత్వంపై యుద్ధం తప్పదు.

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ.
- ప్రభుత్వం మెడలు వంచి వికలాంగుల పింఛన్లు సాధిస్తాం.
- త్వరలోలక్షలాది మంది వికలాంగులతో భారీ బహిరంగ సభ.
- వికలాంగుల హక్కుల సమితి జాతీయ కార్యవర్గ సమావేశంలో మంద కృష్ణ మాదిగ.





**ఖమ్మం సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి:** వికలాంగుల సమస్యలు పరిష్కరించుకుంటే ప్రభుత్వంతో యుద్ధం తప్పదని,తెలంగాణ ప్రభుత్వం వికలాంగుల పింఛన్ పెంపదలలో నిర్లక్ష్యం వహిస్తుందని ఏపీ ప్రభుత్వం వికలాంగుల పట్ల చూపిన చొరవ తెలంగాణ ప్రభుత్వం చూపటం లేదని వికలాంగుల పట్ల ఏపీ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత తెలంగాణ ప్రభుత్వానికి లేదని ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, వికలాంగుల ఆత్మబంధువు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఖమ్మం లోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో సోమవారం జరిగిన జాతీయ వికలాంగుల కార్యవర్గ సమావేశం రాంబాబు అధ్యక్షతన జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.వికలాంగుల పింఛన్ పెంచకుండా ఉంటే భవిష్యత్తులో పెద్ద ఉద్యమాలు నిర్మించి ప్రభుత్వ మెడలు వంచి వికలాంగులు పెంపుదల సాధిస్తామని వికలాంగుల కు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పెన్షన్ మీద ఆధారపడే ప్రతి ఒక్క వికలాంగులు పెన్షన్ దారులు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు పెంచుతారని వేచి చూశాము కానీ పెన్షన్ దారులను వంచిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తాం అన్నారు. మరో ఉద్యమానికి రంగం సిద్ధం చేస్తామని ప్రభుత్వంతో సమసిద్ధమని తెలుసుకోవడానికి త్వరలో పూర్తి కార్యక్రమం ప్రకటిస్తామని అన్నారుఈ కార్యక్రమంలోజాతీయ విహెచ్ పి ఎస్ కోర్ కమిటీ చైర్మన్ ఎల్ ఎల్ గోపాల్ రావు,కోర్ కమిటీ చైర్మన్ అంధీ రాంబాబు,మారేదు పూడి రమేష్ బాబు, జీవరత్నం ఖమ్మం జిల్లా అధ్యక్షులు, సుజాత సూర్యవంశం, జాతీయ అధ్యక్షురాలు, భవాని చౌదరి జాతీయ మహిళా అధ్యక్షురాలు, గడ్డం కాసింతెలంగాణ జాతీయ ప్రధాన కార్యదర్శి, కర్ల విజయరావు, జాతీయ కార్యదర్శి, కుమారి, జాతీయ మహిళ నాయకులు ఏపీ కళ్ళ జంగయ్య, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చిన్న సుబ్బయ్య అధ్యక్షులు డేవిడ్ రాజు, రాష్ట్రప్రధాన కార్యదర్శి,మల్లీశ్వరి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, గాలి ముట్టి కిరణ్ రాళ్లపల్లి నరేందర్, వీకే నరసింహ, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.